ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజలు కూడా వారి సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అనేక సమస్యలు పరిష్కారమన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరడంతో ప్రజలు కూడా సంతృప్తిగా ఉన్నారన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీనిచ్చారు.

మదనపల్లెలో కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం

భవిష్యత్ ప్రణాళిక పై చర్చించిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: మదనపల్లె నియోజకవర్గం కన్వీనర్ లీలా శ్రీనివాస్, ముఖ్య అతిధి తులసి రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మదనపల్లె కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, మదనపల్లె పట్టణ అధ్యక్షులు రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కె. మీనా కుమారి, మహబూబ్ పీర్, సురేంద్ర రెడ్డి, రామచంద్ర యాదవ్, ఖాదర్ బాషా, చలపతి, ముబారక్ ఖాన్, షామీర్ బాషా, భక్షు, మహమ్మద్, ఖాసీం, వసీం అక్రమ్, నూర్ అహమ్మద్, పవన్, బాబీ, రాజ్ కుమార్, గణీ, మహేష్, మదనపల్లె యూత్ ప్రెసిడెంట్ గుల్షన్, మహమ్మద్ రఫీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాడిహెూం రాజారెడ్డి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: డాడి హెూం అధినేత, పూజ ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు రాజారెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారని పోలీసులు తెలిపారు. చౌడూరు అబ్దుల్ కలామ్ నగర్‌లో గల పూజ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణంలో రాజారెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని డీఎస్పీ నాగరాజు పరిశీలించారు. అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు పోలీసులు తెలిపారు.

గ్రామ కమిటి ద్వారా కామనూరు అభివృద్ధి : మాజీ ఎంపీపీ



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కామనూరు గ్రామ కమిటీ నిధుల ద్వారానే కామనూరు గ్రామం అభివృద్ధి చేసుకోవడం జరిగిందని కామనూరు గ్రామ కమిటి పెద్దలు మాజీ ఉప ఎంపీపీ రాఘవరెడ్డి పేర్కొన్నారు. కామనూరు గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో గ్రామ కమిటి పెద్దలు నంద్యాల రాఘవరెడ్డి, నంద్యాల శివరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, వై.రామచంద్రారెడ్డి, పెద్ద దస్తగిరి, పి.కొండారెడ్డి, చల్లా సురేంద్రారెడ్డిలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటి పెద్దలు నంద్యాల రాఘవరెడ్డి, నంద్యాల శివరామిరెడ్డిలు మాట్లాడుతూ 2012లో కామనూరు గ్రామ పుల్లరి(కమిటి) ఏర్పాటుచేశామన్నారు. గ్రామ కమిటి ద్వారా గ్రామంలో ఇల్లు కట్టుకునే వారికి ఇసుక ఫ్రీగా ఇవ్వడం జరిగిందన్నారు. కొంతమంది ప్రొద్దుటూరు ఇసుక అమ్మేవారికి ట్రాక్టర్లకు రూ.50, మొదట వసూలు చేయడం జరిగిందన్నారు. తదనంతరం రూ.100, రూ.200 వసూలు చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని కామనూరు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి కామనూరు అభివృద్ధికి ఎలాంటి నిధులు తేకపోగ మాపై విమర్శలు చేయడం తగదన్నారు. గ్రామ కమిటి ద్వారా అభివృద్ధికి నిధులు ఖర్చు చేసే ప్రతి పైసా సమఖర్చులు, కామనూరు గ్రామ ప్రజల సమక్షంలో విచారిస్తున్నామన్నారు. గ్రామ ప్రజలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై 17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా జరిగిన మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులను 17వ సామాజిక ప్రజావేదిక ద్వారా వివిధ పనుల ద్వారా 11గ్రామ పంచాయతీలలో జరిగిన పనులలో 12,08,2023లక్షల రూపాయలు ప్రభుత్వం వివిధ పనులను ఖర్చు చేయడం జరిగిందని జరిగిన పనులను సామాజిక తనిఖీ బృందం ద్వారా గ్రామాలలో పర్యటించి జరిగిన పనులను పరిశీలన చేపట్టి గ్రామసభల ద్వారా ప్రజల ద్వారా సామాజిక తనికఖీ ప్రజావేదికను ప్రజాప్రతినిధులు అధికార బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధి అడిషనల్ పీడీ నాగరత్నమ్మ, విజిలెన్స్ అధికారి మోగానందారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయభాస్కర్, ఏపీడి మైత్రి, బి.మఠం ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, మండల ఏపీఓ డా.వసంతకుమార్, ఎస్ఆర్పీలు మూర్తి శాఖ అధికారులతో కలిసి బహిరంగ ప్రజా ఓపెన్‌ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అడిషనల్ పీడీ నాగరత్నమ్మ మాట్లాడుతూ మండలంలో గ్రామ పంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో వివిధ రకాల పనుల కొరకు ఖర్చు చేసిన మొత్తం డబ్బులు 12,08,2023 ఖర్చు చేసినందని అన్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో చిన్న చిన్న పొరపాట్లు తప్ప సమస్యలు లేవన్నారు. రికవరీ ఖర్చు ఉపాధి సిబ్బందిపై ఉంటుందని అన్నారు. పనులను ఎక్కడ దుర్వినియోగం అవినీతికి చోటు లేకుండా ఉందని ఉపాధి ఏపీఓ సిబ్బందిని అభినందించారు. ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి ఉపాధి జాబ్‌కార్డు అందించి వారికి పని కల్పించేచే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ ప్రతాప్‌రావు, హౌసింగ్ ఏఈ నాగజ్యోతి, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్‌రావు, సురేష్‌బాబు, రమణ, ప్రతాప్, శ్రీకాంత్, ప్రతాప్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వైకాపా ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ మెంబర్‌గా సుధీర్ కుమార్ రెడ్డి నియామకం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కన్సల్టేటివ్ కమిటీ ఆఫ్ ఫుడ్ కార్పొరేషన్ (ఎఫ్సిఐ) మెంబర్ గా ప్రొద్దుటూరుకు చెందిన కమలకురు సుధీర్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం ఢిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ మంత్రి పశుపతి కుమార్ పారస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై ఎంతో నమ్మకంతో ఎఫ్సిఐ మెంబర్ నియమించిన కేంద్ర మంత్రి పశుపతి కుమార్ పారస్, పీయుష్ గోయల్ కు సుధీర్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర- కమలాపురం : నగరంలోని ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో శనివారం భారతి సిమెంట్ పరిశ్రమ సీనియర్ మేనేజర్ పేర్ల భార్గవ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సాయి రమేష్ స్థానిక బాలురు చత్రాలయంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందే పూర్వ విద్యార్థులు కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులుకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. స్థానిక ఆశ్రమ నిర్వాహకులు రాజా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లారెడ్డి, కౌన్సిలర్ రాజోలి నిఖిల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

270బస్తాల చౌక బియ్యం పట్టివేత: లారీ స్వాధీనం

విశాలాంధ్ర- రామాపురం: మండల కేంద్రంలోని రామాపురం వద్ద శనివారం 270 చౌక బియ్యం బస్తాలతో వెళ్తున్న ఏపీ 04 టిఎక్స్ 5857 నెంబర్ గల లారీలో అక్రమంగా లారీలో తీసుకు వెళ్తున్న చౌక బియ్యాన్ని కడప విజిలెన్స్ సిఐ అధికారి రెడ్డప్ప రాయచోటి డిటి కృపావతి లు పట్టుకున్నట్లు ఇన్చార్జి ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ చెన్నూరు మండలం నుంచి ఏపీ04 టీఎక్స్5857 నెంబర్ గల లారీలో 270 బస్తాలు బియ్యం 12.956(.కేజీ) బియ్యాన్ని లారీలో కర్ణాటక రాష్ట్రం బంగారు పేటకు అక్రమంగా తీసుకు వెళ్తుండగా ముందస్తు సమాచారంతో కడప విజిలెన్స్ సిఐ రెడ్డప్ప రాయచోటి డిప్యూటీ తాసిల్దార్ కృపావతి లు రామాపురం వద్దకు రాగానే బియ్యం లారీని పట్టుకొని రామాపురం పోలీసులకు అప్పగించినట్లు ఇన్చార్జి ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ శర్మ సిబ్బంది పాల్గొన్నారు ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా

రిమ్స్‌లో బ్రెడ్లు పంపిణి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి యస్ బి అంజాద్ బాషా జన్మదిన సందర్భంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మరియు రక్షణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పల్లెకొండు సంపత్ మరియు వైస్సార్సీపీ మహిళా నాయకురాలు చైతల్య ల ఆధ్వర్యంలో రిమ్స్ నందు గర్భిణీలకు మరియు రోగులకు బ్రెడ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ అంజాద్ బాషా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు బండి రమణ, సీహెచ్ సునీల్ కుమార్, శ్యాంసున్ తదితరులు పాల్గొన్నారు.

రావణకాష్టంలా డంపింగ్‌యార్డు..!

దట్టమైన పొగలతో ప్రజలు సతమతం -నివారించాలని పల్లెజనం డిమాండ్

'స్పందన'లో ఫిర్యాదుకు రంగం సిద్ధం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని జువారీ రైల్వేలైన్ పక్కన తాత్కాలిక ప్రాతిపదికన కొనసాగుతున్న డంపింగ్‌యార్డులో నిత్యం రావణకాష్టంలా మంటలు మండుతున్న నేపథ్యంలో స్థానికులతో పాటు సమీప గ్రామాలైన తిప్పలూరు, సుంకేసుల ప్రజలు సతమతమవుతున్నారు. డంపింగ్‌యార్డులోని వ్యర్థాలకు నిప్పు పెడుతున్న కారణంగా దట్టమైన పొగలు అలుముకుంటున్నాయి. ఫలితంగా శ్వాసకోస, గుండెజబ్బులతో పాటు ఊపిరితిత్తులు, దగ్గు, జలుబు వంటి రోగాల బారిన పడుతున్న ప్రజల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎంత మొత్తుకున్నా డంపింగ్‌యార్డు తరలింపుకు చర్యలు శూన్యం కావడంతో ప్రజల బాధలు వర్ణనాతీతం. ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని చెత్తాచెదారం, వ్యర్థాలను ఇక్కడ పడవేసి నిప్పు పెట్టడం పరిపాటిగా మారింది. ఇక్కడ పడేస్తున్న వ్యర్థాల కోసం ఊరకుక్కలు, పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. వీటి కారణంగా కూడా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తీరు తెలిసిందే. అలాగే సమీప పంట పొలాలపై పందులు దాడులు చేసి పంటను ధ్వంసం చేస్తున్న తీరుపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం వేళల్లో దట్టమైన పొగలు సమీపంలోని వ్యాపార సముదాయాలతో పాటు తిప్పలూరు, సుంకేసుల గ్రామాలను కమ్మేస్తున్నాయి. దీంతో ఊపిరాడక చాలా మంది అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం పడమటి గాలులు వీస్తున్న కారణంగా తాము ఇబ్బందులు పడుతున్నామని వారు గుర్తుచేస్తున్నారు. మరికొద్ది రోజులకు గాలులు దిశ మార్చుకొని తూర్పు గాలులు ప్రారంభమవుతాయి. ఆ సమయంలో ఎర్రగుంట్ల పట్టణం వైపు దుర్గంధంతో పాటు పొగలు ప్రయాణిస్తాయి. ముఖ్యంగా కడప రోడ్డు వైపు క్రాంతినగర్, నారాయణస్వామి నగర్, రెడ్డినగర్, సాయినగర్, మహేశ్వరనగర్ ప్రాంతాల నివాసితులకు కష్టాలు ప్రారంభమవుతాయి. మరీముఖ్యంగా చికెన్, మటన్ వ్యాపారుల ద్వారా డంపింగ్ యార్డుకు చేరుతున్న వ్యర్థాలకు నిప్పు అంటుకున్న సమయంలో భరించలేని దుర్వాసనతో కూడిన పొగలు అలుముకుంటాయి. చెడు పొగ కారణంగా చిన్న పిల్లలు, వృద్ధులు అమితంగా శ్వాస పీల్చుకునేందుకు అవస్థలు పడాల్సి వస్తోంది. ఇంత జరుగుతున్నా పట్టించుకొనే వారు కరువయ్యారు. పర్యావరణం, ప్రజల ఆరోగ్యాలపై అధికారులు, పాలకులలో చిత్తశుద్ధి లోపించిందనడానికి ఇక్కడ రావణకాష్టంలా మండుతున్న డంపింగ్‌యార్డు ప్రత్యక్ష తార్కాణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పలువురు అభ్యుదయవాదులు సమస్యను స్పందన కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నాలు ప్రారంభించారు.

వైసిపి ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులను మింగేసింది

- బటన్ నొక్కుడు, బాదుడు తప్ప ప్రజలకు చేసింది శూన్యం - బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గ్రామ పంచాయితీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులను వైసీపీ ప్రభుత్వం మింగేసిందని బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ఆరోపించారు. మండల పరిధిలోని దూల్లవారిపల్లి దగ్గర ఈ యస్ స్కైర్ ఇన్ ప్రా టెక్ రెడీ మిక్స్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్టార్ అప్ ఇండియాలో భాగంగా స్టేట్ బ్యాంక్ కోటి రూపాయలు ఆర్థిక సౌజన్యంతో దూళ్ళవారిపల్లి లో ఏర్పాటు చేసిన ప్లాంట్ ను శనివారం బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ప్రారంభించారు. ముందుగా రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ శివగంగ రెడ్డి, రాష్ట్ర మేధావుల సంగం సభ్యులు డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు అధ్వర్యంలో పట్టణంలోని శివాలయం సర్కిల్ వద్ద అయనకు బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దూల్లవారిపల్లి వద్ద ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం అనేక కార్యక్రమాలు ,పథకాలను ప్రవేశపెడుతోందని అన్నారు.మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందరికి ఉపయోగపడుతున్నాయన్నారు. అనేక రాష్ట్రాలలో యువత ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాదితో ముందుకు పోవడం, మరో కొంతమందికి ఉపాది కల్పించడం జరిగిందన్నారు. ఏపి రాష్టరానికి కేంద్రం వివిధ పథకాల అమలు కోసం ఇచ్చే నిధులు పక్కదారి పడుతున్నాయని అయన ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో ఏపి ముఖ్యమంత్రి ఒక్క ప్రాజెక్టు కట్టలేకపోయారని ఎద్దేవ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం మినహా వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు.చేత కాని ప్రభుత్వంలా వైసీపీ ప్రభుత్వం మిగిలిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్లాంట్ యజమాని శ్రీనివాసులు, రాజ్ ఇమ్మానుయేల్, యస్ బి ఐ చీఫ్ మేనేజర్ జగదీష్, జియంఆర్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాలసుబ్రమణ్యం , సలహాదారులు దుద్దు నారాయణ ,బిజెవైయం జాతీయ మాజీ కార్యదర్శి పసతల సురేశ్ ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేశ్ నాయుడు, అసెంబ్లీ కన్వీనర్ శివ గంగిరెడ్డి, రాష్ట్ర బిజెపి నాయకులు పాలగిరి శ్రీనివాసరాజు ,కిరణ్ కుమార్, శ్రీనివాసయాదవ్, పట్టణ అధ్యక్షుడు నిర్మల్ కుమార్,రేపన శివ, వెంకటరామరాజు పాల్గొన్నారు.

కేసులతో భయపెట్టలేరు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప సెంట్రల్ జైలులో ఉన్న పుంగనూరు, పలమనేరులకు చెందిన 62 మంది టిడిపి కార్యకర్తలను పరామర్శించిన టిడిపి నేతలు ప్రభాకర్ చౌదరి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, టిడిపి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి కామెంట్స్ చిత్తూరు జిల్లాలో టిడిపి కార్యకర్తలను అప్రజాస్వామికంగా అధికార ప్రభుత్వం వెంటాడుతోంద నీ అన్నారు జగన్ రెడ్డి ప్రస్తుతం రాష్ట్రంలో అవలంబిస్తున్న విధానాలు మునుపెన్నడూ చూడలేదన్నారు.రాష్ట్రంలో ఏదైనా చేయొచ్చనే చెడు సాంప్రదాయాన్ని సీఎం జగన్ నేర్పిస్తున్నారు అని అన్నారు దీన్ని చూసుకొని రాబోయే రోజుల్లో రాజకీయాలు మారే విధంగా ఉన్నాయన్నారు.పోలీసులను ప్రతిపక్ష, రాజకీయ పార్టీల మీద కక్ష సాధించుకునేందుకు ఉపయోగించుకుంటున్నారు.రాష్ట్రంలోని జైళ్లు టిడిపి కార్యకర్తలను లోపల పెట్టేందుకేనా అని ప్రశ్నించారు. ఎంతమందిని జైళ్లలో పెట్టినా టిడిపి భయపడే పార్టీ కాదు. టిడిపి ఎంతో బలమైన పార్టీ అని పార్టీకి కార్యకర్తలే బలమని ఎంత మందిని అరెస్ట్ చేస్తారో చూస్తామని అన్నారు.అధికార పార్టీ చేసే ప్రతి పనినీ ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలు టిడిపి వైపే వున్నారు.టిడిపి ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చేయని తప్పుకు టిడిపి వారిని జైళ్లలో పెట్టడం దారుణం. అన్నారు.సీఎం జగన్ చెప్పాడని పోలీసులు టిడిపి కార్యకర్తలు, నేతల పై అక్రమ కేసులు పెట్టడం సరైంది కాదన్నారు. కడపజిల్లాలోని యువగళం పాదయాత్రకు వచ్చిన విశేష స్పందన చూసి సీఎం జగన్‌కు కన్నుకుట్టింది. అన్నారు.అందుకే టిడిపి శ్రేణులపై కక్ష పెంచుకున్నాడు. వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు.అంతిమంగా రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది టీడీపీనే. అని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ యాదగిరి రాంప్రసాద్ టిడిపి నాయకులు పాల్గొన్నారు

అక్రమ కేసులకు జడిసేది లేదు

భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు పైన తన తండ్రి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పైన అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వం వేధిస్తోందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పులివెందులలోనే టిడిపికి ఎక్కువ ఓట్లు రావడంతో వైసిపి ఓర్వలేకపోతుందని ఆయన మండిపడ్డారు. కడపలో మీడియాతో మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టినంత మాత్రాన నాయకులను టిడిపికి దూరం చేసి అధికారంలోకి రావచ్చు అని వైసిపి కలలు కంటోందన్నారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన తాము టిడిపిలోనే కొనసాగుతామని ప్రజల పక్షాన పోరాటం చేస్తామని భూమి రెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టిడిపి కార్యకర్తలు అందరూ మనోధైర్యంగా ఉండాలన్నారు.. తమ తండ్రితో పాటు నారా చంద్రబాబు నాయుడు ఇతర టిడిపి నేతలపై పెట్టిన కేసులపై న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.. అక్రమ కేసులు నమోదు చేసిన అధికారులు అందుకు సంబంధించిన మూల్యం త్వరలోనే చెల్లించుకుంటారని ఆయన హెచ్చరించారు.

సూరే శివప్రసాద్‌కి నివాళులర్పించిన బత్యాల

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట టౌన్ నివాసి టిడిపి అభిమాని "సూరే శివప్రసాద్" గల్ఫ్ దేశమైన కువైట్ లో యాక్సిడెంట్లో మృతి చెందగా శనివారం నాడు వారి పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలిరాయుడు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా.పసుపులేటి కృష్ణ, పసుపులేటి మల్లికార్జున, పసుపులేటి రమణ, వాణిజ్య విభాగం అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు, సింగనమల నాగార్జున, బూత్ కన్వీనర్ మల్లెం నరేష్ రాయల్, తోట ప్రసాద్ ఇంకా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.లక్ష విరాళం అందించిన పారిశ్రామికవేత్త



విశాలాంధ్ర-బి. కొత్తకోట : తంబళ్లపల్లి నియోజకవర్గం ములకల చెరువు మండలం మద్దినాయని పల్లి పంచాయతీ గద్రాజులపల్లిలో వెలసియున్న అరవీర భయంకర సత్యభాషిని ,శక్తి స్వరూపిని చౌడేశ్వరమ్మ ఆలయ పునర్ నిర్మాణ పనులకు ఒక లక్ష రూపాయలు విరాళంగా దాత ప్రముఖ పారిశ్రామికవేత్త, మొరుసుకాపు రెడ్డి సంఘం నేత కదిరినాధునికోట జయచంద్రారెడ్డి ఒక లక్ష రూపాయలు విరాళం అందించారు .ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు ఆయనకు మేళతాళాలతో,ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అనంతరం అమ్మవారికి పూజలు నిర్వహించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఆయన ఇదివరలోనే అనేక ప్రాంతాల్లో ధార్మిక కార్యకలాపాలకు, నిరు పేదలకు ,తన సొంత సామాజిక వర్గానికే కాకుండా ఇతర వర్గాలకు కూడా సొంత నిధులను వితరణ చేస్తూ ప్రజల నుంచి అభిమానాన్ని పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు మాట్లాడుతూ ఆయన మా ఊరి పై ఉన్న మమకారంతో లక్ష రూపాయలు అమ్మ వారి గుడికి విరాళంగా ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నామని వారన్నారు. వారికి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త, కదిరినాధునికోట జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. దాతల సహకారంతో పునర్నిర్మాణం చేస్తున్న దేవాలయానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మద్ది నాయిని పల్లి మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, మార్కీరువారి పల్లి రెడ్డప్ప రెడ్డి, వేపూరు కోటకు చెందిన మార్కూరి ఆంజనేయ రెడ్డి, తరుగు శివారెడ్డి, దాదం లోక నాథ్ రెడ్డి, మామిడి గుంపుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నర్సింహారెడ్డి ,గంగుల్ రెడ్డి, కేశవరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మార్కీరి రెడ్డప్పరెడ్డి, పాలు శ్రీనివాసులు రెడ్డి ,సురేందర్ రెడ్డి ,మగ్గాల్ భాస్కర్, స్థానిక పూజారులు రామకృష్ణ, వెంకట్రామరాజు, గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనారిటీ సంక్షేమ శాఖ మాత్యులు యస్.బి. అంజాద్ బాష పుట్టినరోజు సందర్భంగా వైయస్సార్ టీయుసి జిల్లా అధ్యక్షులు మల్లూరు జాషువ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రాయల్ వైఎస్ఆర్సిపి నాయకురాలు కోట విజయలక్ష్మి (రెడ్డమ్మక్క), బీరం సాకేత్ రెడ్డి, యూనియన్ నాయకులు నరసింహ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద ఉన్న లగేజీ ఆటో స్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అహ్మద్ బాష నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, యూత్ ఐకాన్ ఉమ్రాన్, స్థానిక కార్పొరే టర్ షఫీ, మి యా, లక్ష్మీనారాయణ, నాగరాజు, చందు, షేరఖాన్ మరియు కార్యకర్తలు, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

జీవితం విలువ తెలుసుకున్నప్పుడే ప్రశాంతంగా జీవించవచ్చు



విశాలాంధ్ర-మదనపల్లి: స్థానిక సబ్ జైలు ఆవరణలో జరిగినటువంటి పరివర్తన కౌన్సిలింగ్ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్షణికావేశంలో నేరం చేసి అయిన వాళ్లకు ఆప్తులకు దూరమై చాలామంది జీవితాలు దుర్భరమయ్యాయని ఏదైనా ఒక నిర్ణయం తీసుకునేటప్పుడు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని తాను చేసే ఒక చిన్న పొరపాటు కూడా తనపై మరియు తన కుటుంబంపై పడి తమ కుటుంబ సభ్యుల యొక్క ఆవేదనకు గురవుతున్నారన్నారు మదనపల్లి స్పెషల్ సబ్ జైలు సూపరిండెంట్ శ్రీ రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ తెలిసో తెలియకో క్షణికావేశంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాల ఫలితంగా చాలా ఇబ్బందులకు గురి అవుతారని ప్రతి వ్యక్తి కొన్ని సందర్భాలలో తనను తాను కంట్రోల్ చేసుకోవాలని ఆయన సూచించారు.మదనపల్లి స్థానిక రిటైర్డ్ సబ్ జైలు సూపరిండెంట్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ తెలియజేసిన నేరాన్ని ద్వేషించు నేరస్తుని ప్రేమించు అను నినాదాన్ని గుర్తు చేస్తూ.మీకోసం మీ కుటుంబ సభ్యులు పడేటటువంటి ఆవేదన బాధను అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ప్రముఖ జానపద గాయకులు మారప్ప వేమనారాయణ శ్వేతా.పరివర్తనకు సంబంధించిన గీతాలు ఆలపించి ఆనందింపజేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి స్పెషల్ సబ్ జైలు అధికారులు. హెడ్ కానిస్టేబుల్ .డిజి రామమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

ఇమాములు, మౌజంల జీతాల మంజూరుకు కృషి

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: మసీదులలో పనిచేసే ఇమాములు మౌజంలకు జీతాలు మంజూరు చేసేందుకు ఎంపీ,ఎమ్మెల్యే, వక్ఫ్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ షిరీన్ ల సహకారంతో కృషి చేస్తానని అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్. ఏ .కరీముల్లా హామీ ఇచ్చారు. శుక్రవారం మదనపల్లె పట్టణం రెండో వార్డు పరిధిలోని బికేపల్లి వైఎస్ఆర్ కాలనీలోని మసీదును ఆయన సందర్శించారు. మత పెద్దలతో పలు సమస్యలపై చర్చించి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కరీముల్లాను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్, ఖాజా, చాంద్ బాషా, మహమ్మదీసు, అల్లా బకాష్ పాల్గొన్నారు.

విద్య కాషాయీకరణకు కుట్ర

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దేశంలో విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేస్తూ కాషాయీకరణ గావించేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు కొనసాగిస్తోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు లీలాకృష్ణ దుయ్యబట్టారు. శనివారం ఎర్రగుంట్లలో ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లీలాకృష్ణ మాట్లాడుతూ 1936 ఆగస్టు 12వ తేదీన బెనారస్ విశ్వవిద్యాలయంలో అందరికీ విద్య, వైద్యం అనే నినాదంతో ఏఐఎస్ఎఫ్ ఏర్పాటైందని గుర్తుచేశారు. ప్రస్తుతం యూజీఎస్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలను (ఎంసీఐ) నిర్వీర్యం చేస్తూ హిజాబ్ వంటి అంశాల ద్వారా విద్యార్థులలోని సృజనాత్మకతను చీకటిరోజుల్లోకి నెట్టి వేసే కుట్ర జరుగుతోందన్నారు. విద్యార్థులు సెక్యులర్ భావాలతో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లోకేష్, సాయి, కల్యాణ్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాగరత్నం కుటుంబానికి తులసిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ఇడుపుల పాయకు చెందిన నాగరత్నం కుటుంబాన్ని శనివారం పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పరామర్శించారు. ఇటీవల కాలంలో నాగరత్నం గుండెపోటుతో మృతి చెందారు. తులసిరెడ్డిని అభిమానించే వీరాభిమానులల్లో నాగరత్నం కూడా ఒకరు. తమ అభిమాని కాలధర్మం చెందిన విషయాన్ని తెలుసుకున్న తులసిరెడ్డి శనివారం ఇడుపులపాయకు వెళ్లి నాగరత్నం భార్య, కుమారుడు మల్లికార్జునను పరామర్శించారు. నాగరత్నం కుటుంబానికి తమ వంతు సహాయం అందిస్తానని తులసిరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. నాగరత్నం కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, ఉత్తన్న, అమర్‌నాథరెడ్డి తదితరులు ఉన్నారు.

కులాలకు మతాలకు అతీతంగా ఆర్థిక సహాయం

జొన్నలు, కొర్ర బియ్యం పంపిణీ కార్యక్రమం



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : కడప జిల్లా రాజంపేట నియోజకవర్గ ఒంటిమిట్ట గ్రామ శివారులో ఉన్న నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ నందు నిరుపేదలకు, వికలాంగులకు, మౌజనులకు ఆర్థిక సహాయం కొర్రలు, జొన్నలు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో ఆ సంస్థ అధినేత అబ్దుల్ సుబహాన్ మాట్లాడుతూ నిరుపేదలను గుర్తించి, వికలాంగులకు, ముస్లిం మైనారిటీ మౌజనులకు ఆర్థిక సహాయం మంజూరు చేశామని మనుషులందరూ, ఒకటే అని ప్రతి ఒక్కరూ స్నేహ పూర్వకంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు షఫీ, అబ్దుల్లా పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి ఇంట్లో ఒక రక్త దాత కావాలని. నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్. మణికంఠ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు. అబ్దుల్ రాయల్ కరీముల్లా తయారు చేసిన రక్తదాన పోస్టర్లను. నెహ్రూ యువ కేంద్రంలో మణికంఠ చేతుల మీదగా విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కొండా సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి తనవంతుగా రక్తదానం చేస్తున్న నెహ్రూ యువ ఆర్డినేటర్ మణికంఠ ఎంతో అభినందనీయం అన్నారు. ఆగస్టు నెలలో మదర్ తెరిసా జయంతి. రాజీవ్ గాంధీ జయంతి. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి. ఇలాంటి రోజులలో సేవా సంస్థలు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు

న్యాయవ్యవస్థను దెబ్బ తీస్తున్న మోడీ

కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్వతంత్ర భారత న్యాయవ్యవస్థ లక్ష్యాలను ప్రధాని నరేంద్ర మోడీ దెబ్బతీస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజ మెత్తారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సుప్రీంకోర్టు భారత ఎన్నికల కమిషనర్ల నియామకంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం చేసిన కమిషనర్ల నియామకాల ను తప్పుపడుతూ, అందుకు పలు మార్గదర్శకాలు సూచిస్తూ తీర్పు ఇచ్చిందన్నారు. ఈ తీర్పు ప్రకారంగా మోడీ ప్రభుత్వం ఇష్టానుసారంగా భారత ఎన్నికల సంఘం లో కమిషనర్లను నియమించడం కుదరదని పేర్కొన్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకాలకు అత్యున్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు నియమించినట్లు వివరించారు. ఈ విధంగా కమిషనర్ల నియామక కమిటీలో సభ్యులుగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, భారతదేశ దేశ ప్రధానమంత్రి, లోక్సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉంటారని స్పష్టం చేసిందన్నారు. ఈ విధంగా సదరు కమిటీ ఆధ్వర్యంలో కేంద్రఎన్నికల సంఘం కమిషనర్ల నియామకం చేపట్టాల్సి ఉందని తెలిపారు. ఈ విధంగా భారత రాజ్యాంగంలో పేర్కొన్న దేశ న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తున్న మోడీ ప్రభుత్వం మరింత దారుణాలకు ఒడిగడుతోందని ఆరోపించారు. అంతేకాకుండా ప్రస్తుతం లోక్సభ సమావేశాల్లో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఢిల్లీ ప్రభుత్వ అధికారుల అధీన బాధ్యత తీర్పును అమలు చేయకుండా, అందుకు విరుద్ధంగా ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కేంద్ర ప్రభుత్వం, దాని ఏజెంట్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కు విధేయులై ఉండాలంటూ రాజ్యాంగ విరుద్ధమైన చట్టం తీసుకు రావడం దుర్మార్గమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఇంటిదారి పడుతుందని, ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నాసిర్ అలీ ఖాన్ కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



ప్రభుత్వ విద్యా పరిరక్షణకై పోరాటాలు రూపొందించాలి

ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భవ దినోత్సవవేడుకలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి జి.చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప హోచ్‌మిన్ భవన్ నందు ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ జిల్లా కార్యదర్శి జి.చంద్ర హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం విరోచితమైన పోరాటం చేసిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని దేశంలో విద్యా వైద్యం ఉపాధి హక్కుల కోసం నేటికీ పోరాటం చేస్తున్నదని ఇవాళ బిజెపి ప్రభుత్వం దేశంలో నూతన విద్యా విధానం పేరుతో విద్యను పూర్తిగా కాషాయకరణను మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేర్కొన్నారు. జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని తక్షణమే ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో అమ్మ ఒడి పేరుతో విద్యార్థులకు ప్రతి సంవత్సరం కూడా కోతలు విధిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల పైన పోరుబాటు సాగించాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించి రాష్ట్ర ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ 88వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వలరాజు, నగర అధ్యక్ష కార్యదర్శులు బి.అరుణ్, కె.శివ శంకర్ నారాయణ, నాయకులు అకిరానంద్, వంశీ, మల్లికార్జున, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: శ్రావణమాసం సందర్భంగా గండిక్షేత్రానికి వచ్చేసే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభంకానున్న శ్రావణ మాసోత్సవాలకు సంబంధించిన గోడపత్రాలను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా శ్రావణమాసంలో వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం శుభ పరిణామన్నారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు విరివిగా విచ్చేసే అవకాశం ఉందన్నారు. ఈ స్థితిలో భక్తుల తొక్కిసలాట జరుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు తమ వంతు సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తానని అవినాష్‌రెడ్డి వెల్లడించారు. రాయలసీమ జిల్లాలలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారి శ్రావణ మాసం ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, ఆలయ పాలకమండలి ఛైర్మన్ పినుపోలు రాఘవేంద్రప్రసాద్‌లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీతో పాటు తొండూరు మండల వైసీపీ ఇన్‌చార్జి వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డిలకు ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఛైర్మన్ రాఘవేంద్రప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి పాలకమండలి సభ్యులు రామాంజనేయులు రెడ్డి, అనూష తేజ,సిబ్బంది పాల్గొన్నారు.

ఎత్తిపోతల నిర్మాణంపై విచారణ జరిపించాలి: డాక్టరు కుంచం

విశాలాంధ్ర-పులివెందుల: రాలయసీమ ఎత్తిపోతల పథకంపై చోటు చేసుకున్న సందేహాలను నివృత్తి చేసేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఆధ్వర్యంలో విరాచణ జరిపించాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టరు కుంచం వెంకటసుబ్బారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పనులు చేపట్టబోమని, విచారణ మాత్రమే చేపడతామి నేషనల్ గ్రీన్ ట్రిబునల్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లిఖిత పూర్వక వాంగ్మూలం సమర్పించిందన్నారు. ప్రస్తుతం ఎత్తిపోతల పథకం పనులు చేపడతామని రుణం పొంది ఆ రుణాన్ని సదరు కాంట్రాక్టరు బ్యాంక్ ఖాతాకు నేరుగా సుమారు రూ.700కోట్లు జమచేశాని ఆరోపించారు. ఈ విషయంలో వాస్తవమెంతని, కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారా లేక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారా అంటూ కుంచం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టుకు సంబంధించిన పనులపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణకైనా సిద్ధమని నీటిపారుదలశాఖ మంత్రి రాంబాబు చెప్పడాన్ని రాయలసీమ రాష్ట్ర సమితి స్వాగతిస్తుందన్నారు. ప్రాజెక్టుల పనులపై పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి అలాగే గ్రామీణ విద్యుత్ సంస్థ నుంచి తీసుకున్న అప్పులపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఆధ్వర్యంలో లోతుగా విచారణ చేపట్టాలని ఆయన కోరారు. ఈ రెండు విషయాలల్లో ఆంధ్రప్రదేశ్ మోకాలడ్డకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: హర్ ఘర్ తిరంగా 2.0 సంధర్భంగా పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. పోస్టల్ సూపరిండెంట్ కిరణ్ ఆధ్వర్యంలో స్థానిక హెడ్ పోస్టాఫీస్ నుండి హర్ ఘర్ తిరంగ ర్యాలీ బయలుదేరి గాంధీ రోడ్డులోని గాంధి విగ్రహం వరకు చేరుకొని తిరిగి పోస్టాఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా సూపరిండెంట్ కిరణ్ మాట్లాడుతూ ఆగస్టు 15వ తేది ప్రతి ఇంటిపై జెండా ఎగరాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోడి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమం భారతదేశం వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని అన్ని పోస్టాఫీసులలో జెండాలను ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. జెండా ఖరీదు రూ.25 మాత్రమే అని ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి ప్రతి ఇంటిపై ఆగస్టు 15న జెండా ఎగురవేయాలని కేంద్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అలాగే పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో విధ్యార్థులకు డిజిటల్ ఇండియా మరియు ఫర్ న్యూ ఇండియా అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 18సంవత్సరాల లోపు వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విధ్యార్థులకు మొదటి బహుమతిగా రూ.15వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10వేలు, తృతీయ బహుమతిగా రూ.5వేలు నగదు పారితోషకం అందించడం జరుగుతుందన్నారు. 18సంవత్సరాలు పైబడిన విధ్యార్థులకు మొదటి బహుమతిగా రూ.50వేలు, ద్వితీయ బహుమతిగా రూ.25వేలు, తృతీయ బహుమతిగా రూ.10వేలు నగదు పారితోషకం అందించడం జరుగుతుందని, ఈ వ్యాసరచన పోటీలలో విధ్యార్థిని, విధ్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఏఎస్‌పీ దుర్గాప్రసాద్, పోస్టుమాస్టర్ జె.సుబ్బరాయుడు, మార్కెటింగ్ ఈఈ జె.అజీంబాష తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ, టీడీపీల మేనిపెస్టోలు కాంగ్రెస్‌కు సరితూగవు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: టీడీపీ, వైసీపీ రెండుపార్టీల మేనిపెస్టోలు కాంగ్రెస్‌పార్టీ మేనిపెస్టోకు సరితూగవని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి స్పష్టంచేశారు. చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో శనివారం కాంగ్రెస్‌పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనరు నజీర్‌అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యుల సమావేశానాకి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల కార్యక్రమాన్ని తుచ తప్పకుండా అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం గిట్టుబాటు కాక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో రైతుల ఆర్థికాభివృద్ధి 3వ స్థానంలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో ఉందన్నారు. అప్పుల ఊబి నుంచి రైతులను గట్టెక్కించేందుకు రూ.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు బ్యారెల్ 140 డాటర్లు ఉన్నప్పుడు కూడా దేశంలో వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.420లు సరఫరా చేసిన విషయాన్ని తులసిరెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం వంట గ్యాస్ ధర రూ.1200లు పలుకుతోందని, ఇదంతా వైసీపీ బిజెపి ప్రభుత్వాల వైఫల్యమేనన్నారు. దీంతో మహిళలు వంటగ్యాస్ వినియోగించాలంటూ జంకుతున్నారన్నారు. అందుకు కాంగ్రెస్‌పార్టీ ఒక్కో సిలెండరు రూ.500లకే విక్రయిస్తామన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఏడాదికి రూ.6వేలు చొప్పున ఏడాదికి రూ.72వేలు ఆర్థికసాయం అందిస్తామన్నారు. ఇక విభజన అంశాలు కూడా పూర్తిస్థాయిలో నెరవేరుస్తామన్నారు. ఇందులో ప్రధానంగా ఏపీకి ప్రత్యేకహెూదా, పోలవరం నిర్మాణ బాధ్యత, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, కడపకు ఉక్కు పరిశ్రమ, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లా అభివృద్ధికి బుందేల్‌కండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ వంటి వాటికి ప్రాధాన్యతనిస్తామన్నారు. పైన పేర్కొన్న ఆరు సూత్రాలు బ్రహ్మాస్త్రంగా పాశుపతాస్త్రంగా గాండీవంగా వీటితో పోలిస్తే టీడీపీ, బిజెపి, వైసీపీ మేనిపెస్టోలు దిగుదుడుపు అన్నారు. నజీర్ అహ్మద్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు వేలూరు శ్రీనివాసరెడ్డి, ధ్రువకుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి,ఉత్తన్న, రామకృష్ణ,అమర్‌నాథరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, మహేంద్ర, శ్రీకాంత్, మనోహర్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, బాలం సుబ్బరాయుడు, నామా వినయ్‌లు పాల్గొన్నారు.

వీఆర్ఏ మృతికి కారణమైన తాహాశీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

రూ.20 లక్షలు పరిహారం ఇవ్వాలి.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి
గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-కడప : నందిగామ మండలం ఆకుల రఘునాథపురం గ్రామం వీఆర్ఏ బర్లా అప్పారావు (55) మృతికి కారణమైన నందిగామ తాహాశీల్దార్‌ను బాధ్యులుగా చేసి వెంటనే సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లిపోగు నాగేశం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు బద్వేలులో పాత్రికేయులతో మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం జరుపుకునేందుకు నందిగామ మండలం తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఆవరణం చుట్టూ పరిశుభ్రం చేయాలని తాహాశీల్దార్ మరియు కార్యాలయ సిబ్బంది ఆదేశించడంతో ఆ పనిలో నిమగ్నమైన వీఆర్ఏకు ఏదో విషపురుగు కుట్టడంతో అస్వస్థతకు గురై అక్కడే సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది. ఇంటికి చేర్చిన తక్షణమే నేటి ఉదయం మరణించడం జరిగింది. మృతునికి భార్య, ఒక కుమారుడు ఒక కుమార్తె కలరు. వీఆర్ఏల చేత ఆఫీసు డ్యూటీలు చేయించవద్దని గత ప్రభుత్వాలు జీవో ఎంఎస్ నెంబర్ 1849 ద్వారా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. కానీ కొందరు అధికారులు పోతే వీఆర్ఏ ప్రాణాలే కదా మేం బాగుంటాం అన్న చందంగా వెట్టి చాకిరి చేయిస్తూ కార్యాలయం లోనూ రాత్రింబవళ్లు అటెండర్. వాచ్మెన్. డ్రైవర్. విధులు అనధికారికంగా నిర్వహించుకుంటున్నారు. ఇది వెట్టి చాకిరి శ్రమ దోపిడీ కాక మరొకటి కాదు. వీఆర్ఏ మృతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి బాధ్యులైన అధికారులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్ఏ కుటుంబానికి 20 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ ఉత్పన్నం కాకూడదని వారు ప్రభుత్వాన్ని కోరారు.

దేశభక్తి ఉత్సాహంతో "మేరీ మట్టి మేరా దేశ్" కార్యక్రమం

హాజరైన కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దేశ భక్తిని, జాతీయ సమైక్యతను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సంయుక్తంగా పిలుపునిచ్చారు. శనివారం సీ.కే దిన్నే మండలంలోని గ్రామ సచివాలయం, వైఎస్సార్ రైతు భరోసా సముదాయాల పరిధిలో ఆజాదిక అమృత్ మహోత్సవ్‌లో బాగంగా దేశభక్తి ఉత్సాహంతో జరుగుతున్న "మేరి మట్టి మేరా దేశ్" కార్యక్రమంలో భాగంగా "నా భూమి - నా దేశం" "నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం" శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి..లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజల్లో దేశభక్తిని ప్రేరేపించేందుకు వారిని ఉత్తేజ పరిచేందుకు ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా "నా భూమి - నా దేశం" కార్యక్రమాన్ని సీ.కే దిన్నే మండలంలోని గ్రామ సచివాలయ పరిధిలో చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశ సంక్షేమం కోసం ఉన్నత త్యాగాలు చేసిన త్యాగధనులను,వీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు.ఎందరికో జన్మనిచ్చిన మన మాతృభూమిని గుర్తు చేసుకోవడం దేశభక్తికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.శిలాఫలకంలో ఆజాదికా అమృత్ మహోత్సవ లోగో (ఎకేఏఎం), జీవితంలోని ప్రతిరోజు ప్రతిక్షణం శరీరంలోని ప్రతి అణువు మాతృభూమి కోసం జీవించడమే స్వాతంత్ర సమరయోధులకు మనం అర్పించే నిజమైన నివాళి అని, ప్రధానమంత్రి చెప్పిన సూక్తులు, స్థానిక వీరుల పేర్లు, గ్రామ పంచాయతీ పేరు, తేదీ పొందుపరచడంతో ఇవి శాశ్వతంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో ధర్మ చంద్రా రెడ్డి, డ్వామా పిడి యధు భూషణ్ రెడ్డి, ఎంఎస్ఓ శారదమ్మ, ఎంపిడిఓ రవి కుమార్ రెడ్డి, తహాశీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ మహేశ్వరి, ఎంపిటి సి ఎస్ అరుణ, ఈడి కార్పోషన్ డైరెక్టర్ ఎన్ కృష్ణయ్య, కడప కార్పొరేటర్ పాకా సురేష్,ఎక్స్ సర్పంచ్ శ్రీరాముల రెడ్డి,జెడ్పీ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ రామ చంద్ర రెడ్డి, సీ కే దీన్నే గ్రామ సచివాలయ సిబ్బంది,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఉపన్యాసాలకు ఎవరూ భయపడరు: వైసీపీ

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ సీఎం చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలకు పులివెందులలోని వీధి కుక్కలు కూడా భయపడవని వైసీపీ విద్యార్థి విభాగపు అధ్యక్షుడు పోరెడ్డి జస్వంతరెడ్డి (నాని) ధ్వజమెత్తారు. పులివెందుల పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వార్డు మెంబరుగా గెలవలేని కొంత మంది టీడీపీ నాయకులు సీఎం జగన్‌ను విమర్శించి వారి నాయకుడి వద్ద మార్కులు కొట్టేయడం షరామామూలైందన్నారు. విజయ్‌కుమార్‌కు దమ్ము ధైర్యం ఉంటే స్వగ్రామం కసనూరులో సర్పంచుగా పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. బిటెక్ రవి అనే వ్యక్తి సర్పంచ్ స్థానానికి సరైన అభ్యర్థిని నిలబెట్టే సామర్థ్యం లేని అసమర్థుడు ఎమ్మెల్యే అభ్యర్థి కావడం తెలుగు దేశం పార్టీ కే సిగ్గు చేటన్నారు. తన వెంట ఇద్దరు టీడీపీ కార్యకర్తలను కూడా నామినేషన్‌కు తీసుకు వెళ్ళలేని వ్యక్తితో సరిగ్గా పూరించని నామినేషన్ పత్రంతో నామినేషన్ వేయించి దాన్ని రాజకీయం చేయడం మీ చేతగాని తనానికి నిదర్శనమన్నారు. నిజంగా మా నాయకులు మీ యాత్రను పులివెందులలో అడ్డుకొనే ప్రయత్నం చేసి ఉంటే మీరు సజావుగా యాత్ర నిర్వహించేవారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు దమ్ము ధైర్యం ఉంటే మా సవాలు స్వీకరించి కసుమూరు సర్పంచ్ స్థానాన్ని గెలుచుకొని ఇకమీదట విమర్శలు చేయాలని హితవు పలికారు కార్యక్రమంలో యోహాన్, మహీధర్, ప్రవీణ్, అర్జున్ రెడ్డి, హనీఫ్, వంశీ, ప్రతాప్ పాల్గొన్నారు.

జంగంపల్లి గ్రామంలో ఉద్రిక్తత

విశాలాంధ్ర - కమలా పురం : మండలం జంగంపల్లి గ్రామంలో శనివారం శ్రీరాములవారి ఊరేగింపు విషయమై గ్రామంలోని ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. గ్రామంలో గత కొన్ని రోజులుగా వర్గాల మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో తీవ్రస్థాయిలో తారా స్థాయికి చేరుకున్నాయి. దీంతో గ్రామంలో ఎప్పుడు ఏం పరిస్థితి జరుగుతుందోనని గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. గ్రామంలో దాడి ప్రతీకార దాడి చర్యలతో శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడే పరిస్థితిలు నెలకొన్నాయి. విషయాన్ని తెలుసుకున్న కమలాపురం స్థానిక ఎస్సై చిన్న పెద్దయ్య పోలీసు సిబ్బంది హుటాహుటిన గ్రామానికీ వెళ్ళి పరిస్థితిని అదుపు లోకి తేవడానికి ప్రయత్నిస్తున్నారు. కాగా ఈ విషయంపై గ్రామం లోని మహిళల్లో ఆందోళన నెలకొంది.

పాస్టర్లకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : డిప్యూటి సి ఎం ఎస్.బి.అంజాద్ బాషా పుట్టిన రోజు సందర్భంగా శనివారం కడప నగరం లోనీ సిఎస్ఐ టౌన్ చర్చి లో నగరం లోని పాస్టర్ లకు ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజద్ బాషా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఈ స్థాయికి ఎదగడానికి కారణం మి ప్రార్థన లే అన్నారు. కడప నగర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం సి ఎస్ ఐ టౌన్ చర్చి పాస్టర్ రెవ.ఎస్ మోహన్ బాబు కేక్ కట్ చేసి డిప్యూటి సి ఎం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేసి దేవుని ఆశీర్వాదంతో ఆయనను దీవించారు. ఈ కార్యక్రమం లో వైకాపా యువ నాయకులు ఎస్.బి.అహమ్మద్ బాషా, సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, వైయస్ఆర్‌సిపి నాయకులు సంజీవ రాయుడు, సి హెచ్ సునీల్ కుమార్, సిఎస్ ఐ టౌన్ చర్చి పెద్దలు, అధిక సంఖ్యలో పాస్టర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఈ నెల 19న రెడ్డి అన్నప్రసాద కేంద్రం ప్రారంభం

హాజరుకానున్న ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా, జడ్పీచైర్మన్ ఆకేపాటి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దక్షిణ భారతదేశంలోనే అత్యంత అద్భుతమైన కట్టడమైన కోదండరామాలయానికి భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో భక్తుల కోసం శ్రీకోదండరామ సేవా సమితి ఆధ్వర్యంలో రెడ్డి అన్నప్రసాద కేంద్రాన్ని ఈనెల 19వ తేదీన ఒంటిమిట్ట మండలం నడింపల్లె గ్రామం వద్ద ప్రారంభిస్తున్నట్లు శ్రీకోదండరామ సేవా సమితి సభ్యులు నిత్యానందరెడ్డి తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, కడప జిల్లా జడ్పీచైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు హాజరవుతున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. పెద్ద ఎత్తున రామాలయ భక్తులు, కడప జిల్లా దాతలు, సహకరించి అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇది కులమతాలకు అతీతంగా ఏర్పాటు చేస్తున్నామని జిల్లాలోని భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఖలీల్ భాషా సేవలు మరువలేనివి

డాక్టర్ సోహెల్ అహ్మద్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : డాక్టర్ ఖలీల్ భాషా సేవలు మరువలేను అని డాక్టర్ సోహెల్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఖలీల్ భాషా మూడో వర్ధంతి సందర్భంగా నగరంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఖలీల్ భాషా కుమారుడుగా పుట్టడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు వర్ధంతి సందర్భంగా నగరంలోని ఇందిరానగర్ లో ఉన్న పద్మావతి వృద్ధాశ్రమంలో చీరలు లుంగీ షర్ట్ భోజనం కార్యక్రమం చేపట్టారు. అనంతరం నిత్యం రద్దీగా ఉండే రిమ్స్ హాస్పిటల్ నందు అన్నదాన కార్యక్రమం తో పాటు నగరంలోని పలు మసీదుల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.1979లో వైద్య వృత్తిలో ప్రజలకు సేవ చేసి రెండు రూపాయల డాక్టర్గా పేరు తెచ్చుకోవడం ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలబడిపోయారన్నారు.అనంతరం రాజకీయ రంగంలో ప్రవేశించి తెలుగుదేశం పార్టీ తరఫున శాసనసభ్యులుగా గెలుపొంది నియోజకవర్గం ప్రజల సేవ చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పేద బడుగు ప్రజల యొక్క పరిస్థితులను తెలుసుకొని వారికి ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడినారు అన్నారు. ఆయన పేరు చిరస్థాయిగా నిలవాలని కడప నియోజకవర్గంలోని భాకరాపేట సిద్ధవటం కడప కొన్ని ప్రాంతాలలో ఆయన పేరుతోనే కాలనీలు ఏర్పాటు చేయడం సంతోష తగ్గ విషయం అన్నారు. మా తండ్రి పేరు చిరస్థాయిగా నిలబడేందుకు ఆయన ఎలా సేవలు చేశారో ఆయన అడుగుజాడల్లోనే నడుస్తూ ప్రజల పొందేందుకు ముందుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ భాషా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థల్లో ప్రశాంతంగా విద్యార్థి ఎన్నికలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం కృష్ణాపురం లోని నారాయణ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థి స్థాయి ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నారాయణ విద్యాసంస్థల ఏజీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ నాయకత్వం ఒక గొప్ప వరం సరైన నాయకుడు ఉన్నప్పుడు అది ప్రజలకు రామరాజ్యమే. ఈ నాయకత్వ లక్షణాలను పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అందించడమే ప్రథమ కర్తవ్యంగా భావించి మహోన్నత కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తోంది నారాయణవిద్యా సంస్థ అన్నారు.నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశలోనే ఎవరైతే కలిగి ఉన్నారో వారిని గుర్తించి, మంచి నాయకుల్ని ఎన్నుకునే విధానాన్ని పిల్లలకు తెలియజేశారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ రామకృష్ణారెడ్డి ఎపిఓ రెడ్డియ్య రెడ్డి లు మాట్లాడుతూ అందరి సమస్యలు పరిష్కరించుకునే సామర్థ్యం, సమస్యలు లేని సమాజాన్ని నిర్మించడం నాయకుడి లక్షణమని,మీలో ప్రతి ఒక్కరూ ఒక మహా నాయకుడు ఉన్నాడని, అది గుర్తించి ముందుకు సాగాలని పోటీలో పాల్గొన్న విద్యార్థులు అందరినీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం దారుణం

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 4వ తేదీ పుంగనూరు నియోజకవర్గంలోని అంగళ్లు వద్ద జరిగిన ఘటనలో ఏ1 గా చంద్రబాబు నాయుడుని పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డిని ఏ11 నిందితుడుగా చేర్చడం దారుణమన్నారు. అక్కడ ఆ సమయంలో శ్రీనివాసులు రెడ్డి లేకపోయినా కూడా పేరు చేర్చడం బాధాకరమన్నారు. అంగళ్లు వద్ద జరిగిన ఘటనకు కారణమైన వైసీపీ నేతలపై కాకుండా తెలుగుదేశం వారి మీద కేసులు పెట్టడం దారుణమన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి రాష్ట్ర గాండ్ల సంఘం కార్యదర్శి విశాలాక్షి. పొన్న తోట శ్రీనివాసులు మల్లికార్జున. భూషిరెడ్డి. వరప్రసాద్ రెడ్డి. నాగేశ్వర్ రెడ్డి.రవీంద్రారెడ్డి, రాజారెడ్డి, భూషణం,రమణారెడ్డి పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వేంపల్లె: అజాదీ కా అమృత మహోత్సవం లో భాగంగా స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిజెవైఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్ కోరారు. స్థానిక బీజేపీ నాయకులతో కలిసి శనివారం ఆయన జాతీయ జెండాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ జెండా అనేది కులం మతం వర్గం అన్న తేడా లేకుండా ప్రతిఒక్కరు తమ ఇళ్లపై ఈ నెల 13నుండి 15వ తారీఖు వరకు జాతీయ జెండాను ఎగరవేయాలని అన్నారు. ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం ఉండాలని దేశం కోసం బలిదానము అయిన శ్యాం ప్రసాద్ ముఖార్జీకి ఇది నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుస్మా , బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఎన్ సునీల్ కుమార్ ,కదిరి మహేష్, చరణ్ పద్మా రవితేజ, గోపి, అభి, శివ,మణి, సమర, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ స్థంభాలు పునరుద్ధరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని ప్రొద్దుటూరు రోడ్డులో గల ప్రకాశ్‌నగర్ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి చొరవ మేరకు విద్యుత్ స్థంభాలు పునరుద్ధరణకు నోచుకున్నాయని ఆ వార్డు కౌన్సిలర్ మోపూరి ప్రశాంత్ తెలిపారు. ఇదివరకు ఇక్కడ కొన్ని విద్యుత్ స్థంభాలు ఒంగి ఉండడం, మరికొన్ని విరిగి ఉండడంతో ఆయా ప్రాంతాలలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా నిలిచాయి. ఇలాంటి తరుణంలో గడపగడపకు మన ప్రభుత్వం పేరిట ఇక్కడ పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగిందని ప్రశాంత్ గుర్తుచేశారు.ఆ మేరకు ఎమ్మెల్యే చొరవ చూపి విద్యుత్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయడం సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. ప్రకాశ్‌నగర్ కాలనీ ప్రజల పక్షాన కౌన్సిలర్ ప్రశాంత్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కనుల పండుగగా ఏడు శనివారాల వ్రతం

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం ఏడు శనివారాల వ్రతం మూడోవ వారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కిషోర్ శర్మ మాట్లాడుతూ 28 సంవత్సరాలకు ఒకసారి వచ్చిన అధిక శ్రావణమాసం పుణ్య శ్రావణమాసం కలుపుకొని ఏడు శనివారాల వ్రతము ప్రారంభించడం జరిగిందన్నారు. ఏడు శనివారాల వ్రతంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్న వారికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలుగుతాయి అన్నారు. మూడోవ శనివారం రోజు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు తులసి సురేష్ బాబు, సెక్రెటరీ జనార్ధన్ షష్టి, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన బి.మఠం ఎంపీపీ

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షులు చిలెకంపల్లె వీరనారాయణ రెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం మాజీ చైర్మెన్ చిలెకంపల్లె నాగేశ్వర్‌రెడ్డిలు ఫ్లవర్ బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బి.మఠం అభివృద్ధి పై పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెల్లారు. రాబోయే ఎన్నికల్లో గ్రామాల వారీగా ప్రజాప్రస్థానం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని అన్నారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రతి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టి కొన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని, రాబోయే ఎన్నికలకు కొన్ని అభివృద్ధి పనులు చేసే విధంగా చూడాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమిషన్, కానూరు, విజయవాడలో
F.A No. 356/2022 in CC No. 8/2018
(కడప జిల్లా వినియోగదారుల ఫోరమ్ కడప వారి ఫైలు)

బిట్విన్ :
భారతి యాక్సా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రిప్.బై ఐట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ...అప్పిలెంట్
మరియు
గర్జం కిరణ్‌కుమార్ రెడ్డి అలియాస్ కిరణ్‌రెడ్డి ...రెస్పాండెంట్

టు:
గర్జం కిరణ్‌కుమార్ రెడ్డి అలియాస్ కిరణ్‌రెడ్డి, తండ్రి. ఆది నారాయణ రెడ్డి, నివాసం: 2/491, కేశవ సత్రం, ప్రొద్దుటూరు, కడపజిల్లా, ఆంధ్రప్రదేశ్.

పైనెంబరు ఎఫ్.ఏలో రెస్పాండెంట్ అయిన మీకు పైస్టేట్ కమీషన్/శ్రీకోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినసూ మీకు ముట్టనందున ఈపేపర్‌ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పైకోర్టు/స్టేట్‌కమీషన్ వారు ఆర్డరువేస్తూ ది.30-08-2023కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥10-30ని॥లకు మీరు స్వయంగాగాని లేక మీ అడ్వకేటు ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కోవలెను. లేనియెడల సదరు అప్పీలును మీపరోక్షముందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.30-08-2023.

కె. వెంకటేశ్వర్లు, అప్పిలెంటు తరపు అడ్వకేట్,
ఫ్లాటు నెం:AG1, 'ఎ'బ్లాక్, ఆర్.ఎస్.ఎన్ ఎక్లేవ్,
ప్రసాదంపాడు,విజయవాడ-521108, సెల్: 7989881173

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

అసైన్డ్ భూముల విక్రయ ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలి: సిపిఐ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అసైన్డ్ భూముల్లను అమ్ముకోవచ్చని ప్రభుత్వ ఆర్డినెన్స్ ను ఉపసంహరించుకోవాలని శనివారం స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిద్దిగాళ్ళ శ్రీనివాసులు వ్యవసాయ కార్మికులు, దళితుల అభ్యున్నతి, వారి ఆత్మగౌరవం, జీవనోపాధి కోసం ఇచ్చిన అసైన్డ్ భూములను ప్రభుత్వమే అమ్ముకోవచ్చని ఆర్డినెన్స్ తీసుకురావడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ నిర్ణయం చూస్తుంటే దళితులు, ఇతర పేదలకిచ్చిన అసైన్డ్ భూములను పెత్తందార్లకు కట్టబెట్టడానికే 9/77 చట్టాన్ని సవరించారు. తక్షణమే ఆర్డినెన్స్ ఉపసంహరించుకోవాలని తెలిపారు.రాష్ట్రంలో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆందోళనల ఫలితంగా సుమారు 32 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ జరిగింది. ఇందులో సుమారు 15 లక్షల ఎకరాలకు పైగా అన్యాక్రాంతమైనట్లు కోనేరు రంగారావు భూ కమిటీ చెప్పింది. ప్రభుత్వాలు పంపిణీ చేసిన భూమిని అనేక చోట్ల భూస్వాములు, పలుకుబడి కలిగిన వారు పారిశ్రామిక కేంద్రాలు, ఆక్వా చెరువులు, విద్యాలయాలు, నేషనల్ హైవేలు, విమానాశ్రయాలు ప్రక్కనున్న దళితులకు చెందిన అసైన్డ్ భూములను దౌర్జన్యంగా లాక్కున్నారు. కొన్ని చోట్ల పేదల యొక్క బలహీనతనుపయోగించుకొని తమ భూములు ప్రక్కన కలిపేసుకున్నారు. ఇటువంటి అన్యాక్రాంతమైన భూములను తిరిగి ఆ పేదలకే ఇవ్వాలని 9/77 చట్టం చెబుతుంది. ఈ చట్టం ఉండబట్టే భూములు కోల్పోయిన పేదలు తిరిగి పోరాడి లేదా న్యాయస్థానాలను ఆశ్రయించి తిరిగి పొందుతున్నారు. నేడు వైసిపి ప్రభుత్వం ఈ భూములను భూస్వాములకు కట్టబెట్టడానికే చట్ట సవరణ చేసి గవర్నర్ ద్వారా జూలై 31న ఆర్డినెన్స్ తెచ్చారు. సవరించిన సెక్షన్ 3 లో అసైన్డ్ భూమి మాస్టర్ ప్లాన్ ప్రక్కన వ్యవసాయేతర అవసరాల కోసం (పరిశ్రమలు, విద్యాలయాలు, ఆక్వా, ఇతరములు) ఆక్రమించుకున్నట్లయితే ఆ భూములకు మార్కెట్ రేట్ ప్రకారంగా అసైన్డులకు డబ్బు చెల్లించాలని పరోక్షంగా ఆక్రమించుకున్న వారికి సక్రమం చేయడానికే సవరణ చేశారు. ఈ సవరణ ద్వారా ఇప్పటికే అన్యాక్రాంతమైన భూములను ఇలాంటి తప్పుడు పద్ధతుల పేరుతో పేదల భూములను రాజ మార్గంలో కొట్టేయడానికి భూస్వాములకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. పేదలు పొందిన అసైన్డ్ భూములను అభివృద్ధి చేసుకొని వారి జీవితాలు, వారి పిల్లల భవిష్యత్ అభివృద్ధి చేసుకోవడానికి పెట్టుబడి, సాగునీటి సౌకర్యం, పరపతి సౌకర్యం కల్పించి అభివృద్ధి చేయాల్సింది పోయి భూములు అమ్ముకోమని ప్రోత్సాహించడం అభివృద్ధి నిరోధక చర్య ప్రభుత్వం తెచ్చిన సవరణ అసైన్డ్ భూముల హక్కుదారుల కంటే అక్రమంగా, దౌర్జన్యంగా అనుభవిస్తున్న భూస్వాములకు మేలు చేయడానికే పిఓటీ యాక్ట్ 9/77 చట్టాన్ని సవరించారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఆర్డినెన్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తుంది . అన్యాక్రాంతమైన అసైన్డ్ భూముల వివరాలు గ్రామ సచివాలయంలో బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమైతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహులు ఆంజనేయులు బాలు తదితరులు పాల్గొన్నారు

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ : స్థానిక మదనపల్లి లో ఉన్న బిటి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కామ్రేడ్ కృష్ణప్ప, మురళి కోన భాస్కర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మాధవ్ అధ్యక్షతన పతాకావిష్కరణ నిర్వహించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ "స్వాతంత్రం మా జన్మహక్కు"ని భారతజాతి ఎలుగెత్తి నినాదిస్తున్న తరుణంలో పాత్రిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచింది. నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుంది. మార్క్సిజం లెనినిజం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 87 సంవత్సరాలు పూర్తిచేసుకుని 88 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి నాయకులకి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని మా యొక్క హక్కులను సాధించుకుంటామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. అలాగే విద్యార్థులందరూ ఈ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ లో అందరూ భాగస్వాములై నూతన విద్యా విధానాన్ని తిప్పి కొట్టడానికి పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఓబులేసు, ఉపాధ్యక్షులు వినయ్, బాలకృష్ణ, సంతోష్, సహాయ కార్యదర్శి గంగా నాయకులు బొప్పి వెంకటేష్ , సురేష్ ,సర్దార్, హేము, ముఖేష్, జై కిసాన్ విద్యార్థులు పాల్గొన్నారు

మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే కృషి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కోడూరు ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స పొందుతున్న రెడ్డివారిపల్లి కి చెందిన రాజారత్నం ను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు హుటాహుటిన వెళ్ళి పరామర్శించి మెరుగైన వైద్యం కోసం తిరుపతి కి తరలించాలని వైద్యులకు చూసించారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, వైసిపి స్టేట్ డైరెక్టర్ లింగం లక్ష్మీకర్ తదితరులు ఎమ్మెల్యే తో పాటు రాజారత్నం ను పరామర్శించన వారిలో ఉన్నారు.

ధర్నా విజయవంతం: ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:సీ పియస్,నూతన విద్యా విధానం రద్దు చేయకుంటే మరో ఉద్యమం తప్పదని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య సభ్యులు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య స్థానిక సెక్రటరీ జనరల్ రాయచోటి రవిశంకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశము లో దాదాపు 200మంది పాల్గొన్నారు రాష్ట్ర పిలుపు మేరకు శనివారం ఉదయం 7 గంటల నుండి (12 గంటలు) నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వైఖరి మార్చుకోవాలన్నారు. పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న జీ.ఓ.నెం 117 ను రద్దు చేయాలన్నారు. సి.పి.ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ యధాతథంగా అమలు చేయాలన్నారు. జూన్ లో బదిలీ, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల జీతాలను వెంటనే చెల్లించాలన్నారు.అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల వర్కు లోడును తగ్గించాలన్నారు. పీయాఫ్, సంపాదిత సెలవుల నగదు చెల్లింపులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జగన్మోహన్రెడ్డి, ఎస్టీయు,, హరిప్రసాద్ యు టీ యాఫ్,మహమ్మద్ ఇలియాస్, హరిబాబు, భాస్కర్ రెడ్డి,శివారెడ్డి, రవీంద్రా రెడ్డి,వీరాంజనేయులు,ఆర్వి రమణ,రజాక్, సిబాతుర్,ఖిలపాయత్ ,చెంగల్ రాజు ,చంద్ర శేకర్,నాగముని రెడ్డి,పలువురు ఫాఫ్టో నాయకులు పాల్గొన్నారు

మాల మహానాడు ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులుగా కొండా సుబ్బారాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: మాల మహానాడు ఐక్యవేదిక కడప జిల్లా ఉపాధ్యక్షులుగా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం నేకనాపురం కు చెందిన కొండా సుబ్బరాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు లింగం నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కడప జిల్లా ఉపాధ్యక్షులు కొండా సుబ్బరాయుడు మాట్లాడుతూ తన మీద నమ్మకముతో మాల మహానాడు కడప జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన గుర్రం రామారావుకు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లింగం నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. దళితుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ నమోదు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సరోజమ్మ మర్రి సుమిత్ర లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆశయాలు లక్ష్యాలు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో మహిళలకు సమాన ప్రాతినిధ్యం తో పాటు నిర్ణయాధికారంలో భాగస్వామ్యం కోసం కృషి మహిళలపై జరుగుతున్న హింస అత్యాచారాలు అన్యాయాలు లైంగిక వేధింపులు వివక్షతకు వ్యతిరేకంగా అసంఘటిత సంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళా సమస్యల పరిష్కారానికి సోషలిస్టు సమాజ నిర్మాణం ప్రపంచ శాంతి కోసం అను నిత్యం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పనిచేస్తూ మహిళా లోకాన్ని మహిళా సంఘాలను కలుపుకొని పనిచేస్తున్న ఏకైక సంఘమని వందలాది మంది సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సంపూర్ణమ్మ పట్టణ నాయకురాలు జాను పార్వతి తదితరులు పాల్గొన్నారు

గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చేంతవరకు ఉద్యమాలు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : గిరిజన రైతులకు ఆర్ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చేంతవరకు గిరిజనులకు అండగా నిలబడి ఉద్యమాలు కొనసాగిస్తామని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నియోజకవర్గం చిట్వేల్ మండలంలోని చెర్లోపల్లి పెద్దూరు యానాది కాలనీ లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన బిడ్డలకు అటవీ హక్కులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు చెందిన భూములను కబ్జాదారులు ఆక్రమించుకున్న వాటిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని అర్హులైన గిరిజనులకు భూములు ఇవ్వాలన్నారు.గిరిజనులకు రేషన్ కార్డులు,ఇంటి స్థలాలు , వృద్ధాప్య పింఛన్లు,బంజరు భూములు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా గిరిజన రైతులు వర్షాధార పంటలుగా సాగుచేసుకుంటున్న భూములలో మామిడిలో మొక్కలు నాటి కష్టపడి శ్రమటోడ్చి పెంచుకున్న మామిడి మొక్కలను రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులు తొలగించడం దారుణం అన్నారు. 75 సంవత్సరాలు సుదీర్ఘ స్వాతంత్రంలో ఇప్పటివరకు గిరిజనులకు స్మశానం లేకపోవడం శోచనీయమన్నారు. డిహెచ్‌పిఎస్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి సుధీర్ కుమార్, సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి సి నాగమ్మ పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయండి

ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి ఇంచార్జ్ కేఎన్ రాజు మాదిగ

విశాలాంధ్ర-పీలేరు: ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృతంలో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎం ఎస్ పి అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కే ఎన్ రాజు మాదిగ తెలిపారు. కె.వి పల్లి మండలం కొండ క్రిందపల్లి మాదిగ పల్లి యందు ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గ యువసేన ఇంచార్జ్ ముస్తూరు విశ్వనాథ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కేఎన్ రాజు మాదిగ పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండల ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఇంచార్జ్ గండికోట వెంకటేష్ మాదిగ, కేవీ పల్లి మండల ఎంఎస్‌పి కన్వీనర్ దొడ్డి వెంకట చలపతి మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకై ఆగస్టు మూడవ వారంలో చలో హైదరాబాద్ విశ్వరూపం మహాసభ నిర్వహిస్తున్నారని ఈ సమావేశానికి మనమంతా అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లి విజయవంతం చేద్దామని తెలిపారు ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకు సామాజిక న్యాయము, విద్య ,ఉద్యోగా అవకాశాలు వస్తాయని తెలిపారు ఆరోగ్యశ్రీ వృద్ధుల, వితంతు పెన్షన్, వికలాంగుల పెన్షన్ ,ఎన్నో మానవియ ఉద్యమాలు చేసిన ఘనత అభినవ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కే దక్కుతుందన్నారు ఈ సమావేశంలో మండల కో ఇన్చార్జ్ ముల్లంగి గురయ్య మాదిగ, వంగళ్ల శీను మాదిగ, విజయభాస్కర్, శ్రీరాములు ,మండల నాయకులు ఏ వెంకటరమణ, ఎం బాలకృష్ణ, ఏం రెడ్డప్ప, టి గంగాధర, టి రాంబాబు. టి సుధాకర్. ఏ మురళి, బేతపూడి రమ ణమ్మ, దక్క ఎల్లమ్మ, ఎం మునిరత్నం, ఈ రమణయ్య, ఏ కృష్ణయ్య ,ఏ రమణయ్య , రాళ్ల మాదిగ పల్లి గ్రామ అధ్యక్షుడు హేమంత్ కుమార్, మూల మాదిగ పల్లి ఎం ఎస్ పి గ్రామ ఉపాధ్యక్షుడు వెంకటరమణ, యువసేన నాయకులు చరణ్, అన్నవరం, రాజేష్ ,ప్రణీత్, మహిళలు రమణమ్మ, ఎల్లమ్మ దాదాపు 50 మంది ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద మెస్ చార్జీలు పెంచకపోతే ఛలో విజయవాడ

ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ బాబు హెచ్చరిక

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం 4 సంవత్సరాల కాలం లో మహిళా కార్మికుల శ్రమ దోపిడితో పరిపాలన కొనసాగిస్తూ జగనన్న గోరుముద్ద ద్వారా మంచి పేరు తెచ్చుకోవాలని చూస్తుందని, జగనన్న గోరుముద్ద పథకంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు మూడువేల వేతనంతో కుటుంబ పోషణ ఎలా గడుస్తుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థి మెస్ చార్జీలు పెంచకుండా 8.57 రూపాయలు తో జగన్నన్న గోరుముద్ద నూతన మెనూ అమలు చేయ్యాలనే ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ వారి సంక్షేమానికి తూట్లు పొడుస్తూ విస్మరిస్తుందని, వేతనాలు మెస్ చార్జీలు పెంచకపోతే వంట బంద్ చేసి "చలో విజయవాడ"కు పిలుపునిస్తామని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ బాబు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నాగసుబ్బారెడ్డి లు హెచ్చరించారు.. శనివారం రాయచోటి లో అన్నమయ్య జిల్లా స్థాయి మిడ్డే మిల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నాగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎపి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ బాబు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నాగసుబ్బారెడ్డి లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సీఎం పేరుపైన "జగనన్న గోరుముద్ద" పథకం పెట్టుకొని పనిచేసే చోట కనీస మౌలిక వసతులు లేకుండా,వేతనాలు, మెస్ చార్జీలు పెంచకుండా ఈ పథకాన్ని కొనసాగించాలని కార్మికులపై ఒత్తిడి చేస్తూ గత వైయస్సార్ ప్రభుత్వం నుండి పనిచేసే కార్మికులను రాజకీయ ఒత్తిడితో తొలగించాలనుకోవడం హేయమైన చర్య అన్నారు. నాణ్యమైన భోజనం అంటూ ఇతర రాష్ట్రాల మాదిరిగా మెస్ చార్జీలు ఇస్తే ఎలా అమలు చేయాలని వారు ప్రశ్నించారు.ప్రస్తుత పరిస్థి తుల్లో నిత్యవసర వస్తువుల ధరలు వంట గ్యాస్ అన్ని రకాల వస్తువులు విపరీతంగా పెరిగిపోయయ్యని మెస్ చార్జీలు పెంచకుండా ఈ పథకాన్ని మహిళా కార్మికులు ఎలా కొనసాగిస్తారని వారు ప్రశ్నించారు.2019 ఫిబ్రవరిలో పోరాటాల ఫలితంగా చంద్రబాబు ప్రభుత్వం లో 2వేల వేతనాలు పెంచిన జిఓ ను అమలు చేయడం సిగ్గు చైటైన విషయమన్నారు..జగనన్న గోరుముద్ద పథకానికి ఈ ప్రభుత్వం లో కీడు తప్ప మేలు జరగలేదన్నారు.పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా పథకం మారిందన్నారు. రాష్ట్రస్థాయి అధికారులు కనీస అవగాహన లేకుండా ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారని వారు విమర్శించారు.. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ పథకం పై పునారలోచన చేసి ప్రతి ఒక్క విద్యార్థికి మెస్ చార్జులు 30 రూపాయలు పెంచాలని, కార్మికులకు కనీస వేతనం 10,000 అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.గ్యాస్ పెరుగుదల వల్ల ప్రభుత్వం ఇచ్చే 3000వేతనం లో ఖర్చు చేస్తున్నారని ఇంకా ఏమి మిగులుతుందని వారు ప్రశ్నించారు.పని చేసే ప్రాంతం లో మౌలిక వసతులు, ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ సౌకర్యం,హెల్త్ కార్డు, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చి స్కూల్ కమిటీ చైర్మన్ ల రాజకీయ వేధింపులు అరికట్టాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కి పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాంద్ బాషా, నాగరాణి, ఏఐటీయూసీ ఆఫీస్ బేరర్స్ సలీం భాష వేణు గోపాల్ రెడ్డి, నరసింహులు, ముజఫర్, కృష్ణ వేణి, ఈశ్వరయ్య, అలివేలమ్మ, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు

ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలో వెలుగు కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న యానిమేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని ఐదు మండలాలు రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు మండలాలకు చెందిన యానిమేటర్లు శనివారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం ఇస్తున్న 8 వేల రూపాయలు చాలా తక్కువ పెంచి ఇవ్వాలని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ సచివాలయం పనులు కూడా యానిమేటర్లే చేస్తున్నారన్నారు. అంతేకాకుండా హౌసింగ్ లబ్దిదారులకు డబ్బులు కూడా ఇప్పించే బాధ్యత యానిమేటర్లుకు అంటగట్టారన్నారు. గ్రామ సచివాలయం పనులు వాలంటీర్లు చేస్తున్నారు కదా మీరెందుకు చేస్తున్నారని ఎమ్మెల్యే యానిమేటర్లను ప్రశ్నించారు.పై అధికారులు చెప్పిన విధంగా అభివృద్ధి కుంటుపడకుండా ఉండేందుకు సచివాలయం పనులు చేస్తున్నామని సమాధానం ఇచ్చారు. ఇవన్నీ పరిశీలించి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.పని భారం పెరిగిపోయిందని యానిమేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి బీమా సౌకర్యం కల్పించాలన్నారు. మాకు ఇచ్చే జీతాలు తమ పేరు మీద ఉన్న బ్యాంకు అకౌంట్లో జమ చేయాలని కోరారు. నిత్యావసర వస్తువులు ధరలకు అనుగుణంగా మాకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. అందరికి పెంచుతున్నారు, మాకు మాత్రం జీతాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా కాలంగా తక్కువ జీతంతో పని చేస్తున్నామని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. 8 వేల రూపాయలతో కుటుంబ జీవనం గడపడం కష్టతరంగా మారిందన్నారు. సెలవులు లేవు, పండగ లేదు పబ్బం లేదు పనులేమొ చేస్తున్నామని యానిమేటర్లు భాదతో పేర్కొన్నారు. యానిమేటర్లు గంగాదేవి, నాగవేణి, సోని, అరుణమ్మ, లేబాకు సునీత తదితరులు 5 మండలాల యానిమేటర్లు ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

రాజకీయ వారసత్వం అగ్రవర్ణాలకేనా

:ఆర్‌జిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్

విశాలాంధ్ర-పీలేరు:- రాజకీయ వారసత్వం అగ్రవర్ణాలకేనా గిరిజనులకు అది వర్తించదా అని రాష్ట్రీయ గిరిజన సమైఖ్య (ఆర్.జి.ఎస్) పీలేరు నియోజకవర్గం అధ్యక్షులు కిల్లా విజయ కుమార్ అన్నారు. శనివారం స్థానిక మండలంలోని అగ్రహారం పంచాయతీ,ఆరెంవారిపల్లి గిరిజన యానాది కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, రామన్నపేట పంచాయితీ, వినాయకపురం ఎస్టీ యానాది కాలనీలో గిరిజన యానాది చేవూరి సత్యంబాబు 6 వ వార్డు సభ్యుడుగా ఎన్నికై ఇటీవల మృతి చెందాడు. అతని మృతితో ఖాళీ ఏర్పడిన వార్డుకు అతని భార్య చేవూరి మస్తానమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకొనుటకు కాలనీవాసులు నిర్ణయించగా అందుకు అక్కడ ఉన్న కొంతమంది అగ్రకులస్తులు ఆక్షేపించి గిరిజన యానాదులపై దాడి చేసి గాయపరిచారు. అలాగే వారికి మద్దతు ఇచ్చిన జడ్పిటిసి సభ్యురాలు బండ్ల తిరుమలాదేవి భర్త బండ్ల బాబు పైన కూడా దాడి చేశారు. రాజకీయ వారసత్వం అగ్రవర్ణాలకేనా గిరిజనులకు వర్తించదా అని ఆవేదన వ్యక్తం చేశారు. భర్త చనిపోయిన బాధలో ఉన్న ఆమెను ఓదార్చి వార్డు సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయాల్సిన వారు ఇలా గిరిజన యానాదులపైనే దాడి చేయటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. గిరిజనులకు రాజకీయ వారసత్వం రాకూడదా అని ప్రశ్నించారు. కాబట్టి ప్రభుత్వం గిరిజన యానాదులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అలాగే చనిపోయిన వార్డు సభ్యుడు స్థానంలో అతని భార్యను ఏకగ్రవ%శీ%గా ఎన్నిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం పంచాయతీ,ఆరెంవారిపల్లి ఎస్టి యానాదులు పాల్గొన్నారు.

10 లీటర్ల సారాయి స్వాధీనం, ఒకరు అరెస్ట్



విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలము పీలేరు టౌన్ లోని యలమంద క్రాస్ వద్ద దాడులు చేయగా అదే గ్రామానికి చెందిన మూడే సరోజమ్మ భర్త రామ చంద్ర నాయక్ అను ఆమె 10 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ.వై. గురుప్రసాద్ తెలిపారు.ఈ దాడులలో పీలేరు ఎస్ఈబి ఎస్.ఐ లక్ష్మి నరసయ్య, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాఘవయ్య, కానిస్టేబుల్ లు సుధాకర్, గంగా మహేశ్వరిలు పాల్గొన్నారు.

వికలాంగులకు బ్యాటరీ సైకిల్ వీల్ చైర్ పంపిణీ

విశాలాంధ్ర-మదనపల్లి : వికలాంగులకు మంత్రి పెద్దిరెడ్డి గడపగడప కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీలను భాగంగా శనివారం మదనపల్లి వెలుగు సంస్థ ఆవరణంలో దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్, వీల్ చైర్‌లను ఆ సంస్థ అధ్యక్షులు ఉదయ్ కుమార్ అందించారు దివ్యాంగులు శంకరప్ప, సయ్యద్ మున్వర్ బేగ్, వెంకటేశ్వర్లు వివిధ పరికరాలను అందించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల పట్ల చూపిస్తున్న వివిధ రకాల సహాయ సహకారాలు ఎన్నడు మరువలేమన్నారు.

నేడు గద్దర్ సంతాపసభ

విశాలాంధ్ర- మదనపల్లి: వీసీకే పార్టీ, భారతీయ అంబేద్కర్ సేన (బాస్) సంయుక్తంగా ఆదివారం మదనపల్లెలో ప్రజాగాయకుడు గద్దర్ సంతాప ర్యాలీ, సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పీటీయం శివప్రసాద్, ముత్యాల మోహన్, పోతబోలు రెడ్డెప్ప, బురుజు లక్ష్మీనారాయణ, వి.మునివెంకటప్ప, నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, కోనేటి దివాకర్ లు నేడొక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 11 గంటలకు మిషన్ కాంపౌండ్ వద్ద గద్దరన్న చిత్రపటంతో సంతాప ర్యాలీ ప్రారంభమై, జిఆర్‌టి హైస్కూల్ వరకూ కొనసాగుతుందని, అనంతరం జిఆర్‌టి హై స్కూల్ నందు సంతాప సభ జరుతుందని పేర్కొన్నారు. గద్దర్ అభిమానులు, కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, ప్రగతిశీల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు సంతాప కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని వీరు విజ్ఞప్తి చేశారు.

వైభవంగా కన్యకా పరమేశ్వరి దేవి వేడుకలు

విశాలాంధ్ర- రామసముద్రం: స్థానిక బజారు వీధిలో వెలిసిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి వేడుకలు వారం రోజుల నుండి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆఖరి రోజు అయిన శనివారం అమ్మవారిని ఆలయ అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పురవీధులలో అమ్మవారిని ఊరేగించారు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్య సంఘం రామసతఃక కమిటీ ఆర్యవైశ్య మహిళా కమిటీ నిర్వహణ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అధ్యక్షులు నరసింహులు శెట్టి శ్రీనివాసులు శెట్టి సుబ్బలక్ష్మమ్మ గబ్బూరిసుదర్శన్ బాబు మధుసూదన్ పాల్గొన్నారు.

చెట్లు ప్రగతికి మెట్లు

విశాలాంధ్ర-పీలేరు: చెట్లు ప్రగతికి మెట్లు అని పీలేరు స్టేట్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పీలేరు నియోజకవర్గం కెవి.పల్లి మండలం గ్యారంపల్లి కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమ్మన్ని స్టేట్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు చేపట్టారు.గ్యారంపల్లి ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో స్టేట్ బ్యాంక్ వారి సహ కారంతో 150 పండ్ల మొక్కలను కళాశాల ఆవరణంలో శనివారం నాటడం జరిగినది. మొక్కలు నాటే కార్యక్రమంలో పీలేరు స్టేట్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ చెన్నకేశవులు, అధ్యాపకులు భూపతి, రామకృష్ణ, అన్నపూర్ణ, మస్తాన్ వలి,హరినాథ్, వెంకటరమణ, సౌజన్య, కొండయ్య మొదలగువారు పాల్గొన్నారు. కళాశాలలో మొక్కలు పెంచితే పచ్చదనం పరిశుభ్రత తో పాటు విద్యార్థులకు మంచి ఆరోగ్యం లభిస్తుందని, అంతేకాకుండా ఆక్సిజన్ పుష్కలంగా లభించడం వలన మంచి జ్ఞాపకశక్తి పెరుగుతుందని మేనేజర్ తెలియజేశారు. పండ్ల మొక్కలు నాటుటలో చేయూతనందించిన మేనేజర్ కి ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్నకేశవులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఆజాదీగా అమృత్ మహోత్సవాలు

విశాలాంధ్ర- గుర్రంకొండ: సంఘసముద్రం కండ్రిక గ్రామాలలో శనివారం ఆజాదీగా అమృత్ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శిలాఫలం ఆవిష్కరించి జాతీయ జెండాను ఎగరవేశారు ప్రతిజ్ఞ నిర్వహించి అమరవీరులను స్మరించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఖాజాబీ మాజీ సర్పంచ్ జమీర్ అలీ ఖాన్ ఎంపిటిసి కదిరుల్ల నాయకులు నాగేంద్ర కుమార్ ఉప సర్పంచ్ రెడ్డప్ప రెడ్డి సాంబశివారెడ్డి నారాయణ సచివాల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

వడ్డెర్లపై కిరాయి మూకలదాడి దారుణం

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: గత కొంతకాలంగా బీసీలపై వరుసగా జరుగుతున్న దాడులను గమనిస్తే అగ్రవర్ణ, ఆధిపత్యవర్గాలు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తు న్నట్లుగావుందని అన్నమయ్య జిల్లా బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ కె.జీవా నందం,రజకసంఘం జిల్లా అధ్యక్షుడు టి.రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసులు అనుమానం వ్యక్తం చేశారు.స్థానిక అంబేద్కర్ విగ్రహంవద్ద శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజ కవర్గం గోరంట్ల మండలంలో వడ్డెర్లపై జరిగిన దాడికి వారు నిరసన వ్యక్తం చేశారు.ఊరు చివరనగల ప్రభుత్వస్థలంలో వడ్డెర్లు పూర్వంనుండీ పేడదిబ్బలను వేసుకునేవారని ఆస్థలాన్ని కాజేయ దానికి చెవిరెడ్డి అనే రాజకీయ నాయకుడు పదిమంది గూండాలతో బీరుబాటిళ్ళు ఇనుపరాడ్లు కర్రలతో విరుచుకుపడి నిర్దాక్షిణ్యంగా మూకు మ్మడి దాడికిపాల్పడి వెంకటరమణపల్లె వడ్డెర సామాజిక వర్గానికి చెందిన ఐదు గురిని ఎముకలు విరిగేలా చితకబాది ఆసుపత్రిపాలు చేశారని వారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పల్లపు రవి,పి.బాలక్రిష్ణ మైనారిటీ నాయకుడు శేఖర్ జానీ భాష పాల్గొన్నారు.

రోగులకు డ్రాగన్ ఫ్రూట్ పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు నియోజకవర్గంలోని కలికిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెడ్డి జెఏసి ఆధ్వర్యంలో రైతు రామకృష్ణారెడ్డి రోగులకు డ్రాగన్ ఫ్రూట్ పంపిణీ చేశారు.రైతు రామకృష్ణారెడ్డి తను చమటోర్చి తన భూమిలో పండించిన తొలి దిగుబడి పంట డ్రాగన్ ఫ్రూట్ ను కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్ద మనసుతో, ప్రేమతో రోగులకు పంచిపెట్టారు.డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ సాధారణంగా సాదాసీదాగా అందుబాట్లో దొరికే అరటి, ఆపిల్,నారింజ పళ్ళు పాలు దాతలు అందిస్తుంటారు. కానీ రోగికి బలవర్ధకమైన, ఖరీదైన డ్రాగన్ ఫ్రూట్సురోగులకుఅందించడం ఆదర్శనీయం,ప్రశంసనీయం, అభినందనీయం అన్నారు. రెడ్డి జెఏసి సీనియర్ నాయకులు ఆదినారాయణరెడ్డి, పులి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్య క్రమాల్లో ముందుఉంటామని వారన్నారు.ఈకార్యక్రమంలో రెడ్డెప్పరెడ్డి, జనార్ధన్ రెడ్డి,అమరనాద రెడ్డి,రాజారెడ్డి. జె ఏ సి నాయకులు పాల్గొన్నారు.